తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
శనివారం 10 జూలై 2026 | పేజీలు : 08






# మిగిలింది 14 రోజులే

- వలస ఓటర్ల అయోమయం..
- దరఖాస్తు ఫారాలు నింపేందుకు బిఎల్ఎల సహకారం నామమాత్రం
- మండల పరిధిలో 19.44% ఆన్లైన్ ఎంట్రీ పూర్తి
- మందకోడిగా సాగుతున్న సర్ ప్రక్రియ

## సర్ ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారాలు నింపేందుకు ఓటర్లకు కష్టాలు..

**బొంరాస్ పేట,జూలై 10 (జనం సాక్షి):**
మండల పరిధిలోని 38 పోలింగ్ బూత్ పరిధిలో గత నెల 25 ప్రారంభమైన ప్రత్యేక ఓటర్ సవరణ ప్రక్రియ మందకోడిగా సాగుతోంది. మండల వ్యాప్తం గా శుక్రవారం సాయంత్రం 5 గంటల నాటికి కేవలం 19.44% నమోదయింది.ఎన్నికల సంఘం అధికారులు ఈనెల 24 వరకు గడువు విధించారు. రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏల సహకారము నామమాత్రంగానే కొనసాగుతోంది.

**వలస ఓటర్ల అయోమయం..**
గ్రామాల నుండి బతుకుదెరువు నిమిత్తము హైదరాబాద్, మహారాష్ట్ర, తదితర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లు అయోమయంలో పడ్డారు. పలువురికి గ్రామాలలో అటు పట్టణాలలో రెండు చోట్ల ఓట్లు ఉండేవి.ప్రస్తుతము సర్ ప్రక్రియ నేపథ్యంలో డబుల్ ఓట్లను తొలగించనున్నారు.దీంతో వలస వెళ్లిన చోట ఓటు హక్కు ఉండాలా? లేక సొంత ఊర్లోనే ఓటు హక్కు ఉండాలా అనే దానిపై తర్జనభజన పడుతున్నారు.

దరఖాస్తు ఫారాలు నింపేందుకు ఓటర్లకు కష్టాలు
ఎన్యుమరేషన్ ఫారాలు అందుకున్న ఓటర్లు వాటిని నింపేందుకు కష్టాలు పడుతున్నారు. 2002 నాటి ఓటరు జాబితాలోని వివరాలు సక్రమంగా లేకపోవడం, గ్రామానికి కొత్తగా వచ్చిన కోడళ్ళకు వారి తల్లిదండ్రులకు సంబంధించి 2002 ఓటరు జాబితాకు సంబంధించి వివరాలు తెలుసుకునేందుకు అమ్మవారి ఇంటికి పరుగులు పెట్టి వివరాలు సేకరించి తిరిగి వచ్చి బిఎల్ఓ దగ్గర దరఖాస్తు ఫారాలు అందజేస్తున్నారు. 2002 ఓటరు జాబితా ప్రకారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మహబూబనగర్ జిల్లా, కొడంగల్ శాసనసభ నియోజకవర్గము రాయాల్సిన చోట, చదువుకున్న వారు సైతం తెలంగాణ రాష్ట్రం, వికారాబాద్ జిల్లా అని తప్పుగా దరఖాస్తు ఫారాలను నింపుతున్నారు. రాజకీయ పార్టీలకు చెందిన బిఎల్ఏలు ఓటర్ల దరఖాస్తు ఫారాలు నింపేందుకు సహాయంగా ఉంటారని చూస్తే వారు నామమాత్రంగానే ఆసక్తి చూపడంతో ఓటర్లు ఇబ్బందులు పడుతున్నారు.

ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు వేసలుబాటు
ఈనెల 24న ఎన్యుమరేషన్ దరఖాస్తు ఫారాలు సమర్పించేందుకు తుది గడువు ఎన్నికల కమిషన్ విధించింది. ఓటర్లకు ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో ఆన్లైన్లో దరఖాస్తు చేసుకునేందుకు వెసులుబాటు కల్పించింది. ప్రక్రియ పూర్తయిన అనంతరము ఈనెల 31న ముసాయిదా ఓటర్ల జాబితా ప్రకటించేందుకు ఎన్నికల సంఘం సిద్ధమైంది.సర్ దరఖాస్తు ఫారం కచ్చితంగా నింపి బిఎల్ఓకు అందజేయాలని లేదంటే మీ ఓటు గల్లంతయినట్లేనని అధికారులు సూచనలు చేస్తున్నారు.







ఘట్‌కేసర్ సర్కిల్ హోటళ్లపై
## ఆకస్మిక తనిఖీలు

- ఆహార భద్రత, పరిశుభ్రత ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి
- నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని యాజమాన్యాలకు ఆదేశాలు
- డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి

**ఘట్‌కేసర్, జూలై 10 (జనం సాక్షి ):**
ప్రజలకు నాణ్యమైన, సురక్షితమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు చేపడుతూ డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి ఆధ్వర్యంలో ఘట్‌కేసర్ సర్కిల్ పరిధిలోని పలు హోటళ్లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ నీలీషా, ఎస్‌డబ్ల్యూఎం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఏఈఈ (ఎస్‌డబ్ల్యూఎం) సంయుక్తంగా ఈ తనిఖీల్లో పాల్గొన్నారు.
తనిఖీల్లో భాగంగా టులిప్స్ రెస్టారెంట్, ఆర్ రాయల్ బావర్చి, పరివార్ రెస్టారెంట్, అక్షిత్స్ టాండూరి ఫ్యూజన్ ధాబాలను పరిశీలించారు. వంటశాలల పరిశుభ్రత, ఆహార పదార్థాల నాణ్యత, నిల్వ విధానం, వంట పాత్రల శుభ్రత, వ్యర్థాల నిర్వహణ, సిబ్బంది వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు ఆహార భద్రతా ప్రమాణాల అమలును అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హోటల్ యాజమాన్యాలకు ఆహార భద్రతా నిబంధనలు, ఎఫ్ఎస్ఎస్ఏఐ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, పరిశుభ్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించరాదని సూచించారు. ప్రజారోగ్య పరిరక్షణలో భాగం గా ఇటువంటి ఆకస్మిక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి తెలిపారు.

## రోడ్ల మరమ్మతులు, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపుకు జెడ్సీ సీరియస్

- రామంతపూర్, శేరిలింగంపల్లిలో క్షేత్రస్థాయి పర్యటన
- గుంతలు పూడ్చి సురక్షిత ప్రయాణం కల్పించాలి
- ప్రజా స్థలాలు ఆక్రమణలకు దూరంగా ఉంచాలి
- ప్రజల సౌకర్యమే ప్రధాన లక్ష్యం

లోపలి పేజీలో

## ఓటు హక్కు పరిరక్షణకు ఎస్ఐఆర్ ఫారాలు తప్పనిసరి కమిషనర్ యాదగిరి



**చేవెళ్ల, :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా ప్రతి అర్హ ఓటరు తమ ఎస్ఐఆర్ ఎన్యుమరేషన్ ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు తప్పనిసరిగా సమర్పించాలని మున్సిపల్ కమిషనర్ బి.యాదగిరి శుక్రవారం ఓ ప్రకటన ద్వారా కోరారు. ప్రజల సౌకర్యార్థం నేడు రెండో శనివారం, ఆదివారం కూడా మున్సిపల్ కార్యాలయం పనిచేస్తుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఎవరూ ఆలస్యం చేయకుండా ఫారాలను సంబంధిత బీఎల్‌వోలకు అందజేయాలని సూచించారు. ఫారాలు సమర్పించని పక్షంలో ఓటు హక్కు కోల్పోయే అవకాశం ఉన్నందున ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా సమర్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలించిన ఫరక్ నగర్ మండల పార్టీ అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్

**ఫరూఖ్ నగర్ :** కేంద్ర ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్ కార్యక్రమంలో భాగంగా కడియాల కుంట తండాలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ప్రక్రియను శుక్రవారం నాడు ఫరూక్ నగర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రాయికల్ శ్రీనివాస్ పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో నమోదు అయ్యేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.ప్రజలు తమ వివరాలను ధృవీకరించుకుని సర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కడియాల కుంట తండా సర్పంచ్ రాజు నాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్, బీసీ సెల్ అధ్యక్షుడు బసప్ప, దేవునిపల్లి సర్పంచ్ మల్లేష్, ప్రవీణ్, బాలు నాయక్, మోహన్ నాయక్, హైదర్ గోరి, భరత్, పుల్లారెడ్డి పాల్గొన్నారు.

## ప్రజా భద్రతకు అమీర్‌పేట పోలీసుల కృషి

### ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు

**అమీర్‌పేట, జూలై 10 (జనంసాక్షి) :**
నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా చేపట్టిన విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా అమీర్‌పేట పరిసర ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అమీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడవద్దని పోలీసులు హెచ్చరించారు.
ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం ఇలాంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

## బంట్వారంలో ఆసరా పెన్షన్ల పెంపునకు హరీశ్ రావుకు వినతి



**బంట్వారం, జూలై 10 (జనంసాక్షి) :** బంట్వారం మండలం సల్బత్తాపూర్కు చెందిన కావలి నర్సిములు హైదరాబాద్లో మాజీ మంత్రి టి.హరీశ్ రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఆసరా పెన్షన్ల పెంపు, కొత్త పెన్షన్ల మంజూరు, ఇందిరమ్మ ఇళ్లలో 5% రిజర్వేషన్ అమలు, నడవలేని దివ్యాంగులకు 3 వీలర్ మోటార్ బైక్ల పంపిణీ తదితర అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు.

## గుర్తు తెలియని వ్యక్తికి రోడ్డు ప్రమాదంలో గాయాలు




**హయత్ నగర్, జూలై 10 (జనం సాక్షి) :** వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆటోనగర్ జాతీయ రహదారిపై శుక్రవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ గుర్తుతెలియని వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం సుమారు 5.30 గంటల సమయంలో రాజధాని హోటల్ సమీపంలోని యూ-టర్న్ వద్ద ఆర్టీసీ బస్సు యూ-టర్న్ తీసుకుంటుండగా రోడ్డు దాటుతున్న గుర్తుతెలియని వ్యక్తిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బాధితుడి తలకు తీవ్ర రక్తగాయమైందని వనస్థలిపురం ఎస్హెచ్ఓ రవిబాబు తెలిపారు. గాయపడిన వ్యక్తి ఎరుపు రంగు షర్టు, నీలం రంగు జీన్స్ ప్యాంటు ధరించి ఉండగా, చామనచాయ రంగుతో సుమారు 35 నుంచి 45 సంవత్సరాల వయస్సు ఉన్నట్లు పేర్కొన్నారు. బాధితుడి వివరాలు తెలిసిన వారు లేదా ఆయన కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వెంటనే వనస్థలిపురం పోలీస్ స్టేషన్ను సంప్రదించాలని, సమాచారం అందించేందుకు 8712662280, 8712662300 ఫోన్ నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## 'ఇండియన్ ఫిష్ రేంజ్' ప్రచారకర్తగా మృనాల్ ఠాకూర్

**ఖైరతాబాద్, జూలై 10 (జనంసాక్షి) :** పిల్లుల ఆహార బ్రాండ్ విస్కాస్ భారతీయ అభిరుచులకు అనుగుణంగా రోహు, కట్ల చేపల రుచులతో రూ పొందించిన 'ఇండియన్ ఫిష్ రేంజ్' క్యాట్ ఫుడ్ను విడుదల చేసిందని మార్స్ పెట్ న్యూట్రిషన్ చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్ అయేషా హుడా శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. 22 ఫీట్ ఎగ్జిక్యూటివ్ క్రియేటివ్ డైరెక్టర్ శ్యామ్ నాయర్ తోకలసి ఆయన మాట్లాడుతూ ఓంనికామ్ అడ్వర్టైసింగ్ ఇండియాకు చెందిన 22 ఫీట్ రూపొందించిన ఈ ఉత్పత్తి ప్రచారానికి బాలీ వుడ్ నటి మృనాల్ ఠాకూర్ బ్రాండ్ అంబాసడర్గా వ్యవహరించారని తెలిపారు. ముంబై, కోల్కతాల్లో 'క్యాచ్ ఆఫ్ ది ఇయర్' పేరుతో ప్రత్యేక ప్రచార కా ర్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. భారత్లో పెట్ పేరెంట్స్కు సంపూర్ణ పోషకాహారం అందించడ మే లక్ష్యమని పేర్కొన్నారు. స్థానిక చేపల రుచుల ను ప్రపంచ స్థాయి పోషకాహారంతో మేళవించినట్లు తెలిపారు. ఈ ప్రచారం భారతీయ వినియోగదారు లను దృష్టిలో పెట్టుకుని రూపొందించినట్లు చెప్పారు. కొత్త ఉత్పత్తులు దేశ వ్యాప్తంగా రిటైల్ స్టోర్లు, ఈ-కామర్స్ వేదికల్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు.

## వామపక్ష విద్యార్థి సంఘాల బంద్ విజయవంతం




**అబ్దుల్లాపూర్మెట్, జూలై 10(జనం సాక్షి ):** వామపక్ష విద్యార్థి సంఘాల పిలుపు మేరకు నిర్వహించిన రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్ను అబ్దుల్లాపూర్మెట్ మండలంలో విజయవంతం చేసినట్లు ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ మాట్లాడుతూ, మండలంలోని పలు విద్యాసంస్థల్లో బంద్ ప్రశాంతంగా జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 27 వేల ప్రభుత్వ పాఠశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు వంశీ, మండల కార్యదర్శి శేషు, నాయకులు హరీష్, పాషా, శశి, భార్గవి, ఏఐఎస్ఎఫ్ నాయకులు వెంకట్, సత్యం, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుంతల రోడ్లతో ఇంకెన్నాళ్లు..?

- స్పీకర్ నియోజకవర్గం తొర్మామిడి రొంపల్లి రోడ్లను పట్టించుకునే వారేలేరా ?



**బంట్వారం,జులై 10 (జనం సాక్షి)**

బంట్వారం మండలంలోని తోర్మామామిడి రోంపల్లి వెళ్లే గ్రామాలకు గుంతల రోడ్ల పై ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోం టున్నారు. ఈ రోడ్ల పై ఇంకెన్నాల్లు కష్టాలు అనుభవించాలి అంటు ప్రజలు చర్చించుకుంటు న్నారు.ఆ గ్రామాల నుండి వచ్చే విధ్యార్థులు పాఠశాలలకు వెళ్లాలంటే భయ బ్రాంతులకు గురవుతున్నారు.బంటారం మండల కేంద్రానికి వెళ్లాలన్న ఇతర గ్రామాలకు వెళ్లాలన్న జంకుతున్నారు.ఇంతకు ఈ రోడ్లను పట్టించుకునే నాథుడే లేరా అంటు ప్రజలు పెదవి విరుస్తున్నారు.ఆర్అండ్బిఅధికారులు ఏంచేస్తున్నారని కనీసం ప్యాచ్ వర్క్ కూడా చేయని స్థితిలో ఉన్నారా ఆ రహదారుల గుండా వెళ్లే విస్మయం వ్యక్తం చేస్తున్నారు. బంటారం మండల కేంద్రం సమీపంలోని నూర్నం పల్లి వాగు వర్షా కాలంలో ఉధృతంగా ప్రవహిస్తుంది. ఈ వాగుపై బ్రిడ్జి మంజూరు చేయాలని స్థానికులు ఎన్నోసార్లు విన్నవించిన పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రధానంగా మండల కార్యాలయాలకు వెళ్లాలంటే ఈ మార్గం గుండా వెళ్లాల్సి వస్తుంది. వానా కాలం లేని కారణంగా వాగు ప్రవహించటం లేదని ఇప్పటికైనా అధికారులు స్పందించి గుంతలను పూడ్చటంతో పాటు బ్రిడ్జి మంజూరు చేయాలని స్థానికులు విజ్ఞాపన చేస్తూ కోరుతున్నారు.

## ప్రభుత్వ భూమిలో 60 ఏళ్లుగా సాగు చేస్తున్న

# పేద రైతులను వేధించడం దారుణం

**ఫారెస్ట్ అధికారుల తీరుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ డిమాండ్**





**బంట్వారం, జులై 10 (జనంసాక్షి) :** బంట్వారం మండలం పరిధిలోని బసవపురం గ్రామంలో ప్రభుత్వ భూమిలో గత 60 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న పేద రైతులను ఫారెస్ట్ అధికారులు వేధించడం అన్యాయమని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ తీవ్రంగా ఖండించారు. గ్రామానికి చెందిన పేద రైతులు తరతరాలుగా ప్రభుత్వ భూమిలో జీ వ్యవసాయం చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని, సంబంధిత భూములకు పట్టా పాస్బుక్లు కూడా ఉన్నప్పటికీ అధికారులు పేర్కొన్నారు. సోమవారం రైతులు తమ పొలాల్లో సాగు పనులు ప్రారంభించి పంటలు వేస్తుండగా ఫారెస్ట్ శాఖ అధికారులు అక్కడికి చేరుకుని ట్రాక్టర్ను స్వాధీనం చేసుకోవడంతో పాటు రైతులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లడం తీవ్ర ఆందోళనకు గురిచేసిందని తెలిపారు. పేద రైతులను నేరస్థుల్లా పోలీస్ స్టేషన్కు తరలించడం మానవత్వానికి విరుద్ధమని విమర్శించారు. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన20 ఏళ్ల తరబడి సాగు చేస్తున్న భూముల విషయంలో ప్రభుత్వం స్పష్టత ఇవ్వకుండా పేద రైతులపై ఒత్తిడి తీసుకురావడం సరైంది కాదని, జీవనాధారమైన వ్యవసాయాన్ని అడ్డుకోవడం వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ ప్రభుత్వం, జిల్లా యంత్రాంగానికి పలు డిమాండ్లు చేశారు. బసవపురం గ్రామంలోని పేద రైతులపై నమోదైన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి. ట్రాక్టర్ను తక్షణమే విడుదల చేయాలి. రైతులను పోలీస్ స్టేషన్కు తీసుకెళ్లి వేధించిన ఫారెస్ట్ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. గత 60 ఏళ్లుగా సాగు చేస్తున్న పేద రైతులకు పూర్తి స్థాయిలో న్యాయం చేసి, వారి సాగు హక్కులను రక్షించాలి. భూముల సమస్యను మానవతా దృక్పథంతో పరిష్కరించి పేదల జీవనోపాధికి భరోసా కల్పించాలి. పేద రైతుల హక్కుల పరిరక్షణ కోసం సీపీఎం నిరంతరం పోరాటం చేస్తుందని, ప్రభుత్వం వెంటనే స్పందించి న్యాయం చేయాలని ఆర్. మహిపాల్ డిమాండ్ చేశారు.

# హయత్నగర్లో విజయవంతమైన విద్యా సంస్థల బంద్

**విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి సంఘాల డిమాండ్**



**హయత్నగర్, జులై 10 (జనం సాక్షి) :** రాష్ట్రంలో పేరుకుపోయిన విద్యారంగ సమస్య లను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు.. హయత్ నగర్లో గురువారం చేపట్టిన విద్యాసంస్థల బంద్ అత్యంత విజయవంతంగా ముగిసింది. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించి విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలనే ప్రధాన డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ బంద్లో భాగంగా ఏఐఎస్ ఎఫ్, పీడీఎస్యూ నాయకులు హయత్నగర్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల వద్దకు వెళ్లి ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ విద్యాసంస్థలను మూసివేయించి తమ నిర సనను వ్యక్తం చేశారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేస్తున్న ఈ పోరాటానికి విద్యాసంస్థల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా మద్దతు తెలిపి తరగతులను నిలిపివేశారు. విద్యార్థుల పక్షాన గళమెత్తి విజయవంతంగా సాగిన ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి సామిడి వంశీ వర్ధన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మండల కార్యదర్శి బొంగు అరుణ్ కుమార్ గౌడ్, పిడీ ఎస్ యూ నాయకులు కొర్వి మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షులు భూక్య వినోద్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఈనపల్లి ఉపేందర్, మండల సంయుక్త కార్యదర్శి జూనోతల భాను ప్రకాష్, విద్యార్థులు పాల్గొని బంద్ను జయప్రదం చేశారు.

# ఉప్పల్‌లో తాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు వేగవంతం

- వాటర్ వర్క్స్ సీజీఎం పంకజాతో సమావేశమైన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కొత్త పైప్‌లైన్‌లు, లీకేజీల నివారణ, మురుగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి

**ఉప్పల్, జూలై 10 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలో తాగునీటి సరఫరాను మరింత మెరుగుపర్చడం, నీటి ఒత్తిడి సమస్యలను పరిష్కరించడం, కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు, లీకేజీల నివారణ, మురుగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపే అంశాలపై ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వాటర్ వర్క్స్ ప్రధాన నిర్వాహక అధికారి పంకజా, ఐఏఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి చర్చించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు డివిజన్ల ప్రజలు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వేసవి, వర్షాకాలాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు చేపట్టాలని, ప్రతి ఇంటికీ తగిన ఒత్తిడితో తాగునీరు అందేలా ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని సూచించారు. అలాగే పాత పైప్‌లైన్‌ల కారణంగా తరచూ ఏర్పడుతున్న లీకేజీలను వెంటనే గుర్తించి మరమ్మతులు చేపట్టాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త పైప్‌లైన్‌ల ఏర్పాటు కోసం ప్రతిపాదనలు సిద్ధం చేసి పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. నీటి వృథాను అరికట్టడంతో పాటు ప్రజలకు నిరంతరాయంగా తాగునీటి సరఫరా అందించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని సూచించారు. మురుగునీటి సమస్యలు తీవ్రంగా ఉన్న కాలనీలపై ప్రత్యేక దృష్టి సారించి,



డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంతో పాటు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సమావేశంలో అధికారులు నియోజకవర్గంలో కొనసాగుతున్న వాటర్ వర్క్స్ అభివృద్ధి పనుల పురోగతిని ఎమ్మెల్యేకు వివరించారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని, తాగునీటి సరఫరా, లీకేజీల నివారణ, మురుగునీటి సమస్యల పరిష్కారానికి పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.

# రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా ముత్యాల వెంకటరెడ్డి నియామకం

**ఇబ్రహీంపట్నం, జూలై 10 (జనంసాక్షి) :** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా యాచారం మండల పరిధిలోని నానక్ నగర్ గ్రామానికి చెందిన ముత్యాల వెంకటరెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని పురస్కరించుకొని యాచారం మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు మస్కు నరసింహ ఆధ్వర్యంలో వెంకటరెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి ముత్యాల వెంకటరెడ్డి చేసిన కృషిని అభినందించారు. రాబోయే రోజుల్లో ఆయన నాయకత్వంలో పార్టీ మరిన్ని విజయాలు సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గులాం అక్బర్, డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చర్ల సంపత్, నాయకులు లిక్కి శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మీపతి గౌడ్, రాజేందర్ నాయక్, వెంకటరెడ్డి మూడేడ్ల వెంకట్ రెడ్డి, మస్కు ఈశ్వర్, లక్ష్మారెడ్డి, రాజిరెడ్డి, యాదయ్య, సంగెం రవి, శ్రీకాంత్ గౌడ్,నల్లవెల్లి సర్పంచ్ కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# వెంకట్‌రెడ్డి నగర్ డివిజన్‌కు రూ.14 కోట్ల అభివృద్ధి వరం

**పది ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి పరిపాలనా అనుమతులు : ప్రభుత్వం ఉత్తర్వులు జారీ**

**ఉప్పల్, జూలై 10 (జనంసాక్షి):** ఉప్పల్ సర్కిల్ పరిధిలోని వెంకట్ రెడ్డి నగర్ డివిజన్‌లో మౌలిక వసతుల కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేసింది. డివిజన్ పరిధిలోని పది ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు సుమారు రూ.14 కోట్లకు పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయి. దీంతో చాలా కాలంగా దెబ్బతిన్న రహదారుల సమస్యలకు పరిష్కారం లభించనుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం జారీ చేసిన పరిపాలనా అనుమతుల మేరకు బాలకృష్ణ నగర్, లక్ష్మీ శ్రీకాంత్ నగర్, రవీందర్ నగర్, కురుమనగర్, అన్నపూర్ణ కాలనీ, సత్యనగర్, సబేరా కాలనీ తదితర ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ పనులు పూర్తయితే వర్షాకాలంలో బురద, నీరు నిల్వ ఉండటం వంటి సమస్యలు తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. అత్యధికంగా బాలకృష్ణ నగర్‌లో మూడు విడతల్లో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. మొదటి విడతకు రూ.1.38 కోట్లు, రెండో విడతలో ప్రధాన రహదారులకు రూ.1.90 కోట్లు, అంతర్గత రహదారులకు రూ.1.80 కోట్లు, మూడో విడతకు రూ.1.68 కోట్లు మంజూరు చేశారు. అదేవిధంగా లక్ష్మీ శ్రీకాంత్ నగర్‌లో రూ.90.50 లక్షలు, రవీందర్ నగర్‌లో రూ.93.50 లక్షలు, కురుమనగర్‌లో రూ. 1.80 కోట్లు, అన్నపూర్ణ కాలనీలో రూ.25 లక్షలు, సత్యనగర్‌లో రూ.1.37 కోట్లు, సబేరా కాలనీలో రూ.1.98 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఈ నిధులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో మంజూరయ్యాయని, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిరంతరం కృషి చేయడం వల్లే ఈ అభివృద్ధి పనులకు ఆమోదం లభించిందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. డివిజన్‌లోని పలు కాలనీల్లో చాలా కాలంగా రహదారుల సమస్య తీవ్రంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ పనులు పూర్తయిన అనంతరం మౌలిక సదుపాయాలు మెరుగుపడి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.



# సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

**పేదలు దానిని సద్వినియోగం చేసుకోవాలి**

**ఇబ్రహీంపట్నం ఏఎంసీ డైరెక్టర్ దొంతరమోని రాజు**

**ఇబ్రహీంపట్నం జూలై 10 (జనంసాక్షి) :** సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని దానిని నిరుపేదలు సద్వినియోగం చేసుకొని సాయం పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఇబ్రహీంపట్నం ఏఎంసీ డైరెక్టర్ దొంతరమోని రాజు అన్నారు. ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పదవ వార్డ్ ఖానాపూర్ గ్రామానికి చెందిన పండి చందు అనే లబ్ధిదారునికి 51 వేల విలువైన చెక్కులు మంజూరు కాగా, శుక్రవారం లబ్ధిదారునికి రాజు అందజేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో నేరుగా లబ్దిదారులకు చేరుతున్నాయని, అర్హులైన ప్రతీ ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం లాంటిదని దానిని నిరుపేదలు సద్వినియోగం చేసుకొని సాయం పొందాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే పేద ప్రజలకు, రైతులకు మహిళలకు న్యాయం జరుగుతుందని, భవిష్యత్తులో పేదలకు మరిన్ని పథకాలు అందించడం జరుగుతుందని అన్నారు.



# పేదలకు నాణ్యమైన వైద్య సేవలందించాలి

**సీజనల్ వ్యాధుల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే ముఠా గోపాల్**



**ముషీరాబాద్, జూలై 10 (జనంసాక్షి) :** వర్షాకాలం నేప థ్యంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే ముఠా గోపాల్ సూచించారు. ఈ మేరకు శుక్రవారం ముషీరాబాద్ డివిజన్లోని ప్రేయర్ పవర్ చర్చి ప్రాంగణంలో.. కిమ్స్ - సన్ షైన్ హాస్పి టల్ బేగంపేట్, సిస్టర్ ఎస్తేర్రాణి మెమోరియల్ ట్రస్టు సంయుక్తాధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పేద, మధ్యతరగతి ప్రజల సౌకర్యార్థం కార్పొరేట్, ప్రైవేట్ ఆస్పత్రులు మానవతాదృక్పథంతో నాణ్యమైన వైద్యసేవలను ఉచితంగా అందించేలా కృషి చేయాలన్నారు. అనంతరం డాక్టర్ల బృందం 500 మందికి వివిధ రకాల వైద్యపరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు అందజేశారు. ప్రేయర్ పవర్ చర్చి వ్యవ స్థాపకులు బ్రద్ శ్యామ్ అబ్రహాం, బ్రెన్హాం, ఫుడ్ కార్పొరేష్ మాజీ ఛైర్మన్ రాజీవ్సాగర్, భారాస నేతలు ముఠా జైసింహ, టి.సోమసుందరం, ఆర్. మోజెస్, సాల్మన్రాజ్, స్థానిక నాయకులు ప్రసన్న రావు, ఇనోక్, అల్విన్, తెలంగాణ జన సమితి ప్రధాన కార్యదర్శి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు సహకరించాలి



**కొడంగల్, జూలై 10 (జనం సాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలోని బూత్ నెం. 239లో ప్రత్యేక ఓటరు జాబితాల సమగ్ర సవరణ (సర్) ప్రక్రియలో భాగంగా బీఎల్‌వో. ప్రభాకర్, బీఎల్ఏ. సోమశేఖర్ సమక్షంలో ఎన్యూమరేషన్ పత్రాలను నింపించి స్వీకరిస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేందుకు ఓటర్లు సహకరించాలి అన్నారు. అర్హులైన ఓటర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఓటరు వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే పేరు, చిరునామా, వయస్సు తదితర వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా తొలగింపులు అవసరమైతే సంబంధిత దరఖాస్తులను సమర్పించాలని కోరారు.



## హయత్‌నగర్‌లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని పరిశీలించిన మాజీ కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి

**హయత్‌నగర్, జూలై 10 (జనంసాక్షి) :** భారత ఎన్నికల సంఘం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని హయత్‌నగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. భారతీయ జనతా పార్టీ బూత్ ఏజెంట్లతో కలిసి హయత్‌నగర్ వార్డు కార్యాలయం, రంగనాయకుల గుట్ట, ఆటో సాయి నగర్ కమిటీ హాల్‌తో పాటు డివిజన్‌లోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న కార్యక్రమాన్ని సందర్శించి, ఓటరు నమోదు, పత్రాల పరిశీలన, ప్రజలకు అందుతున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం చేపట్టిన సర్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదు కావడంతో పాటు అనర్హుల పేర్లు తొలగించబడతాయని, దీంతో ఓటరు జాబితా మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందుతుందని అన్నారు. అధికారులు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, అవసరమైన పత్రాలపై పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ప్రతి అర్హుడైన ఓటరు ఈ అవకాశాన్ని వినియోగించుకుని తన ఓటరు వివరాలను పరిశీలించి, అవసరమైతే సవరణలు చేసుకోవాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని పేర్కొన్న ఆయన, ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండేలా భారతీయ జనతా పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు గంగాని శ్రీనివాస్, నాయకులు ఎర్ర శ్రీకాంత్ కురుమ, ఎర్ర ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరా

### కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జి తిరుపతి రెడ్డి



**కొడంగల్ ,జూలై 10(జనంసాక్షి) :** ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న కొడంగల్ నియోజకర్గానికి చెందిన లబ్ధిదారులకు శుక్రవారం కొడంగల్ కడ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జి తిరుపతి రెడ్డి, కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణం రాజు,మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ శివ కుమార్ గుప్తా,పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాలకు చెందిన సర్పంచ్లు,నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## టీజీ-సెట్ 2025 అర్హత పత్రాల పంపిణీ ప్రారంభం

**సికింద్రాబాద్(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అర్హత పరీక్ష (టీజీ-సెట్)--2025లో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు అర్హత పత్రాల పంపిణీని ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా టీజీ-సెట్ సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ.. టీజీ-సెట్--2025 పరీక్షలను గత ఏడాది డిసెంబర్ 22, 23, 24 తేదీల్లో నిర్వహించగా, ఫలితాలను ఈ ఏడాది మార్చి 20న ప్రకటించినట్లు తెలిపారు. పరీక్షకు మొత్తం 45,127 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా, 37,706 మంది హాజరయ్యారని, వారిలో 2,565 మంది అర్హత సాధించినట్లు వెల్లడించారు. అర్హత సాధించిన అభ్యర్థులు జూలై 10 నుంచి ఉస్మానియా విశ్వవిద్యాలయం పీజీఆర్ఆర్ సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్, బ్లాక్--2లోని టీజీ-సెట్ కార్యాలయానికి ప్రత్యక్షంగా హాజరై తమ అర్హత పత్రాలను పొందాలని సూచించారు. సర్టిఫికెట్ తీసుకునే సమయంలో అవసరమైన గుర్తింపు పత్రాలను వెంట తీసుకురావాలని అధికారులు తెలిపారు.

# ఎస్ఐఆర్ ఫారాల స్వీకరణ వేగవంతం.. ప్రతి ఓటరు సహకరించాలి

### కె. రామకృష్ణారెడ్డి



**రాజేంద్రనగర్,జూలై10(జనంసాక్షి) :** ప్రతి అర్హత కలిగిన ఓటరు ఎస్ఐఆర్ ఓటర్ నమోదు ఫారాన్ని తప్పనిసరిగా నింపి సంబంధిత బీఎల్వోలకు అందజేసి ఓటరు జాబితాను పూర్తి స్థాయిలో నవీకరించేందుకు సహకరించాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్, మాజీ కౌన్సిలర్ కె. రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. మణికొండ డివిజన్ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో భాగంగా బీఎల్వోలు ఇంటింటికీ వెళ్లి ఓటర్ నమోదు ఫారాలను విస్తృతంగా పంపిణీ చేస్తూ, పూర్తి చేసిన దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పోచమ్మ కాలనీలో బీఎల్వో హనుమంతు వివిధ ఓటర్లను కలిసి ఎస్ఐఆర్ ఫారాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కె. రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి అర్హత కలిగిన పౌరుడు ఓటరుగా నమోదు కావడం, తన వివరాలను సకాలంలో నవీకరించుకోవడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఓటరు జాబితా సంపూర్ణంగా, పారదర్శకంగా ఉండేందుకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ బి.శ్రీరామ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు బాల్‌రెడ్డి, ఏర్పుల కుమార్, నాయకులు బషీర్, ఆర్. శ్రవణ్ కుమార్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పనులు పూర్తి చేయాలి

### ప్రజల చెంతకు పాలనే లక్ష్యం : మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజా బాల్ రెడ్డి



**తాండూరు (జనంసాక్షి) :** పట్టణ అభివృద్ధి మరియు ఓటర్ల జాబితా పరిశీలనలో భాగంగా శుక్రవారం ఎస్ఐఆర్ (సర్) కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ల నీరజా బాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వార్డుల అభివృద్ధి పనులు, ఓటర్ల జాబితా తనిఖీ మరియు క్షేత్రస్థాయి సమస్యలపై సమగ్ర సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి సంబంధిత వార్డుల బిఎల్ఏలు మరియు బిఎల్ఓలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎప్పుడూ ముందుండే నాయకత్వం తమదని చైర్‌పర్సన్ నీరజా బాల్ రెడ్డి స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహిస్తున్న బిఎల్ఏ, బిఎల్ఓ సిబ్బందితో కలిసి ప్రతి అంశాన్ని ఆమె నిశితంగా పరిశీలించారు. వార్డుల పరిధిలో చేపట్టే పనులను మరింత పారదర్శకంగా, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు, సిబ్బందికి ఆమె దిశానిర్దేశం చేశారు. తాండూర్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిద్దడమే తమ ప్రధాన ధ్యేయమని చైర్‌పర్సన్ పేర్కొన్నారు. సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రజాసేవ చేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది కలిసికట్టుగా పనిచేసినప్పుడే ఆశించిన ఫలితాలు వస్తాయి. ప్రజాసేవలో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ముఖ్యం. బిఎల్ఏలు, బిఎల్ఓలతో కలిసి తాండూర్ పట్టణ ప్రగతి కోసం మరియు ప్రజల సౌకర్యార్థం నిరంతరం శ్రమిస్తాం అని తెలిపారు. ఈ కార్యక్రమంతో వార్డుల్లోని సమస్యలను త్వరగా గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# పేద కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరా

### కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జి తిరుపతి రెడ్డి

**కొడంగల్, జూలై 10(జనం సాక్షి) :** ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న కొడంగల్ నియోజకర్గానికి చెందిన లబ్ధిదారులకు శుక్రవారం కొడంగల్ కడ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజవర్గం ఇంచార్జి తిరుపతి రెడ్డి, కడ స్పెషల్ ఆఫీసర్ వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ నందారం ప్రశాంత్ చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేశారు. తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఎంతోమంది పేద, మధ్యతరగతి కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ ఎంతో ఆసరాగా నిలుస్తుందన్నారు. ఈ అవకాశాన్ని అర్హత కలిగిన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కృష్ణం రాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ శంకర్ నాయక్,మండల అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ ఆనంద్ రెడ్డి,మార్కెట్




కమిటీ చైర్మన్ అంబయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ శివ కుమార్ గుప్తా,పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ మండలాలకు చెందిన సర్పంచ్లు,నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జూలై 18 నుంచి 20 వరకు సర్ ఫార్మ్స్ అందజేయాలి

### కౌన్సిలర్ నాగారం మల్లేశం విజ్ఞప్తి

**తాండూరు జులై 10(జనంసాక్షి)** ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని 28వ వార్డు కౌన్సిలర్, బీజేపీ ఫ్లోర్ లీడర్, బీజేపీ పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ఇమ్నరేషన్ ఫార్మ్స్ వచ్చిన ప్రతి ఓటరు జూలై 18 నుంచి 20వ తేదీలోపు ఇంటికి వచ్చే బీఎల్ఓలకు సహకరించి ఫార్మ్‌లను తిరిగి అందజేయాలని కోరారు. అలా చేస్తేనే ఓటు హక్కు కన్ఫర్మ్ అవుతుందని స్పష్టం చేశారు. మన ఓటు హక్కును మనము నిర్లక్ష్యం చేస్తే ఓటు కోల్పోతాం. అప్పుడు బ్రతికున్న శవంతో సమానమని ఆయన అన్నారు. ఈ బాధ్యతను 100 శాతం నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా ఇంటి పెద్దలు, కాలనీ పెద్దలు, గల్లీ పెద్దలు, కుల పెద్దలు, వ్యాపారస్తులు, వార్డు సభ్యులు, ఊరి పెద్దలు, టీచర్లు, లెక్చర్లు, పీటీ టీచర్లు, మహిళా



సంఘాలు,కుల సంఘాలు, వ్యాపార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, యువజన సంఘాలు,స్కూళ్లు, కాలేజీల యాజమాన్యాలు, ప్రతి గుడి, ప్రతి ప్రార్థన మందిరంలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి అందరికీ అవగాహన కల్పించాలని సూచించారు. అందరం కలిసి కృషి చేసి 100 శాతం ఓట్లను కాపాడుకునే బాధ్యత మనందరిపై ఉందని నాగారం మల్లేశం తెలిపారు.


# పారిశుధ్య కార్మికుల ఆరోగ్య భద్రతే ద్యేయం

## చైర్‌పర్సన్ శీరిష కృష్ణారెడ్డి




**శామీర్‌పేట్, జూలై 10 (జనంసాక్షి) :** అలియాబాద్ పురపాలక సంఘ పరిధిలో విధులు నిర్వహిస్తున్న 70 మంది పారిశుధ్య కార్మికులకు శుక్రవారం రోజు పురపాలక సంఘ కార్యాలయం లో నూనెలు, సబ్బులు, వ్యక్తిగత భద్రతా సామాగ్రి కిట్లు పంపిణీ చేశారు. కార్మికులకు ఉద్యోగుల రాష్ట్ర బీమా పథకం నమోదు ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులకు ఈఎస్ఐ పథకం ద్వారా లభించే ఉచిత వైద్య సేవలు, ప్రమాద బీమా, అనారోగ్య భృతి, ప్రసూతి ప్రయోజనాలు, కుటుంబ సభ్యులకు అందే వైద్య సదుపాయాలు తదితర సంక్షేమ ప్రయోజనాలపై అధికారులు వివరంగా అవగాహన కల్పించారు. ప్రతి కార్మికుడు ఈఎస్ఐ సేవలను సద్వినియోగం చేసుకొని ఆరోగ్య భద్రతను పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక చైర్ పర్సన్ కంటం శిరీష కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. పట్టణ పరిశుభ్రతకు పారిశుధ్య కార్మికులే వెన్నె ముకలని, వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి పురపాలక సంఘం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. వారికి అవసరమైన భద్రతా పరికరాలు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరం అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైస్ చైర్‌పర్సన్ మాలతి మాధవరెడ్డి మాట్లాడుతూ..పారిశుధ్య కార్మికుల సేవలు సమాజానికి ఎంతో విలువైనవని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడైన కార్మికుడికి అందేలా కృషి చేస్తున్నా మని పేర్కొన్నారు. మున్సిపల్ కమిషనర్ ఎన్. వెంకటరెడ్డి మాట్లాడుతూ.. పారిశుధ్య కార్మికుల సంక్షేమం, భద్రత, ఆరోగ్య పరిరక్షణ కోసం పుర పాలక సంఘం నిరంతరం చర్యలు చేపడు తోందన్నారు. భద్రతా పరికరాలను విధి నిర్వహణ సమయంలో తప్పనిసరిగా వినియోగించాలని, పరిశుభ్రమైన పని విధానాలను పాటించడం ద్వారా ఆరోగ్య సమస్యలను నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

# భవిత సెంటర్ బిల్డింగ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే టీఆర్‌ఆర్



**కుల్కచర్ల, జులై 10(జనం సాక్షి) :** మండల కేంద్రంలో రూ.9.50 లక్షల వ్యయంతో భవిత సెంటర్ బిల్డింగ్ నిర్మాణానికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పుట్టుకతో గానీ లేదా జీవితంలో ఏదైనా దశలో గానీ మానసిక లేదా శారీరక అంగవైకల్యం కలిగిన చిన్నారులకు, అలాగే చెవుడు, మూగ మరియు ఇతర ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలకు మెరుగైన చికిత్స అందించేందుకు ఈ భవిత సెంటర్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిని పరిగి నియోజకవర్గానికి ఆహ్వానించిన సమయంలో పూడూరు మండల కేంద్రంలో కూడా ఇలాంటి కేంద్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ భవిత సెంటర్ ద్వారా అర్హులైన చిన్నారులు, వారి కుటుంబాలు ప్రయోజనం పొందేలా ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి, ఏఎంసి చైర్మన్ ఆంజనేయులు ముదిరాజ్, ఆయా గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కార్యకర్తలు, భవిత సెంటర్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి

## పాఠశాల సమయాల్లో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలి : డీఎస్పీ కి బీఆర్ఎస్వీ నేతల వినతి




**తాండూరు జులై 10(జనంసాక్షి) :** విద్యార్థుల భద్రత దృష్ట్యా పాఠశాలల వద్ద బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని, పాఠశాల సమయాల్లో భారీ వాహనాల రాకపోకలను నియంత్రించాలని బీఆర్ఎస్వీ నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు శు క్రవారం బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో తాండూర్ డీఎస్పీని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్వీ జిల్లా అధికార ప్రతినిధి దత్తాత్రేయ రావు మాట్లాడుతూ తాండూర్ పట్టణంలోని పాఠశాలల వద్ద విద్యార్థుల భద్రత కోసం బారికేడ్లు, స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం పాఠశాలలకు విద్యార్థులు వెళ్లే సమయంలో భారీ వాహనాల రాకపోకలను తప్పనిసరిగా నియంత్రించాలని కోరారు. ఉదయం 8:30 గంటల నుంచి 9:30 గంటల వరకు, అలాగే సాయంత్రం 3:55 గంటల నుంచి 5:00 గంటల వరకు పాఠశాలల పరిసర ప్రాంతాల్లో హెవీ వెహికల్స్ రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా మైనర్లు వాహనాలు నడపకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఆటోల్లో సౌండ్ సిస్టమ్‌లను కూడా తనిఖీ చేయాలని విన్నవించారు. డీఎస్పీ సానుకూలంగా స్పందిస్తూ విద్యార్థుల భద్రతకు సంబంధించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిరోజూ డ్రంక్ అండ్ డ్రైవ్, పాన్ షాపుల్లో గంజాయి వంటి వాటిపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాము అని హామీ ఇచ్చారని దత్తాత్రేయ రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ యువ నాయకులు, పట్టణ నాయకులు వినోద్ కుమార్, షాహెబ్ అడ్డు, భాను, గణేష్, రాజేష్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ నూతన డివిజన్ నాయకులకు నియామక పత్రాలు అందజేత

**నిజాంపేట్, జూలై 10( జనం సాక్షి) :** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ హాజరై శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. అనంతరం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 24 డివిజన్ లకు నూతనంగా నియమించబడిన డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు జిల్లా కమిటీ సభ్యులకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి , జిల్లా మహిళ అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొని నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఇంటా మొక్క నాటి సంరక్షించాలి

## మున్సిపల్ చైర్‌పర్సన్ నీరజ బాలరెడ్డి



**తాండూరు జులై 10(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా తాండూరు పట్టణంలో మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వనమహోత్సవంలో భాగంగా వార్డు నెంబర్లు 24, 1, 4, 5లో స్థానిక కౌన్సిలర్లు మరియు మున్సిపల్ సిబ్బందితో కలిసి మున్సిపల్ చైర్‌పర్సన్ పట్లోళ్ళ నీరజ బాలరెడ్డి ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ నీరజ బాలరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ప్రతి ఇంట్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. పట్టణ ప్రజలు ప్రతి వార్డులో, ప్రతి ఇంటా మొక్కలు నాటి హరిత తాండూరుగా మార్చడానికి సహకరించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాకేష్ రెడ్డి ,సంబంధిత వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు మరియు స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ స్వచ్ఛందంగా ముందుకు తీసుకెళ్లాలని నిర్వాహకులు కోరారు.

# అడ్డగోలు పార్కింగ్‌తో తప్పని చిక్కులు



**బొంరాస్ పేట, జూలై 10 (జనం సాక్షి):** మండల కేంద్రంలోని భూలక్ష్మమ్మ చౌరస్తాలో అడ్డగోలు పార్కింగ్ తో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా మారుతుంది. ఎస్బిఐ బ్యాంకుకు వచ్చే ఖాతాదారులు ద్విచక్ర వాహనాలను రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ నిలిపివేయడంతో భారీ వాహనాలు ట్రాఫిక్ లో చిక్కుకున్నాయి. మరోవైపు రోడ్డు పక్కనే లారీల యజమానులు పార్కింగ్ చేయడంతో అటుగా రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా వివిధ రకాల మెటీరియల్ తీసుకెళ్లే టిప్పర్లకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుంది. పాఠశాల కళాశాల విడిచి పెట్టే సమయంలో రద్దీ మరింత విపరీతమవుతుంది. అక్రమ పార్కింగ్ చేస్తున వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలో ప్రయాణికుల ప్రాంగణం లేకపోవడంతో విద్యార్థులు, ప్రజలు సమీపంలోని దుకాణాల ముందు వేచి ఉండక తప్పని పరిస్థితులు తలెత్తాయి. రోడ్డు విస్తరణ పనులు పూర్తవుతేనే ట్రాఫిక్ సమస్య తీరనుంది.

## శని, ఆది వారాల్లోనూ అధికారులు అందుబాటులోనే..

### జిల్లేడు చౌదరిగూడెం తహసీల్దార్ జగదీశ్వర్



**జిల్లేడు చౌదరిగూడెం (జనంసాక్షి) :** భారత ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న ప్రత్యేక ఓటర్ జాబితా సవరణ(సర్)లో భాగంగా అన్ని గ్రామ పంచాయతీల్లో రెండవ శనివారం, ఆదివారం సైతం బిఎల్వోలు సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లేడు చౌదరి గూడెం తహసిల్దార్ జగదీశ్వర్ తెలిపారు. ఇప్పటివరకు ఎన్యుమరేషన్ ఫారాలు తీసుకొని నింపి ఇవ్వనివారు అందుబాటులో ఉన్న అధికారులకు ఇవ్వవచ్చని తెలిపారు. గడువు రోజు వరకు ఎదురు చూడకుండా ప్రతి ఒక్కరు సమయాభావం చూసుకొని తమ ఓటును కాపాడుకోవాలని కోరారు.

## బహదూర్ పల్లి పరిధిలో ఫుట్‌పాత్ అక్రమ నిర్మాణాలు తొలగింపు



**నిజాంపేట్, జూలై10 (జనంసాక్షి) :** సిఎంసి దుండిగల్ సర్కిల్ 59 పరిధిలోని బహదూర్‌పల్లిలో శుక్రవారం మున్సిపల్ అధికారులు ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించారు. ప్రధానంగా బహదూర్ పల్లి చౌరస్తా నుంచి దూలపల్లి రోడ్డు ఎస్‌వి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ బహదూరపల్లి వరకు చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా, రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఫుట్‌పాత్‌లను ఆక్రమించి చేపట్టిన 42 అక్రమ నిర్మాణాలను అధికారులు కూల్చివేశారు. ఈ సందర్భంగా దుండిగల్ డిప్యూటీ కమిషనర్ డాక్టర్ ఎస్ మణికరన్ మాట్లాడుతూ ఈ ఆక్రమణలతో నిత్యం ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, నిత్యం పాదచారులకు, వాహనాలకు ఈ రోడ్డు ప్రక్కల ఆక్రమణల వల్ల తరచు ప్రమాదాలకు గురవుతున్నారని తెలిపారు. ప్రభుత్వ భూములు, ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం చట్టరీత్యా నేరమని అధికారులు స్పష్టం చేశారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి ఆక్రమణలు కొనసాగితే కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా, భారీ జరిమానాలు విధిస్తామని హెచ్చరించారు. పాదచారుల భద్రత దృష్ట్యా ఫుట్‌పాత్‌లను ఖాళీగా ఉంచాలని స్థానిక వ్యాపారులకు సూచించారు. ఆక్రమణల తొలగింపు ప్రక్రియ రాబోయే రోజుల్లో కూడా నిరంతరాయంగా కొనసాగుతుందని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో, ఏసీపీ శ్రీనివాస్, టిపిఎస్ ముఖేష్ సింగ్ టౌన్ ప్లానింగ్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక, మానసిక ఆరోగ్యానికి క్రీడలు అవసరం: పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్ (జనంసాక్షి):** ఔత్సాహిక క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహాన్ని అందించేందుకు ఎల్లప్పుడూ కృషి చేస్తామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుళ్ల పద్మారావు గౌడ్ అన్నారు. విజయపురి కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన 'పికిల్ బాల్ కోర్టు'ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతతో పాటు అన్ని వయసుల వారు క్రీడల్లో పాల్గొని శారీరక, మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. క్రీడలు ఆరోగ్యకరమైన జీవనశైలికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పికిల్ బాల్ కోర్టు యజమాని షెహజాన్ ముహమ్మద్, అఫ్జర్ రియాజ్, రాజు, జునీద్, శాంసన్, మూర్తి, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎస్‌రావు నగర్‌లో వాసన్ ఐ కేర్ హాస్పిటల్

## ప్రారంభించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

**నెల రోజుల ఉచితంగా ఉచిత కంటి పరీక్ష సౌకర్యాన్ని వినియోగించుకోవాలని పిలుపు**



**కాప్రా, జూలై 10, (జనంసాక్షి)**

ఏఎస్‌జీ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు చెందిన వాసన్ ఐ కేర్ హాస్పిటల్ హైదరాబాద్‌లోని ఏఎస్ రావు నగర్‌లో నూతన నేత్ర వైద్య కేంద్రాన్ని ఉప్పల్ ఎమ్మెల్యే శ్రీ బండారి లక్ష్మారెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రం ద్వారా ఏఎస్ రావు నగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు అత్యాధునిక, అందుబాటు ధరల్లో, సమగ్ర నేత్ర వైద్య సేవలు మరింత చేరువ కానున్నాయి. ఈ నూతన కేంద్రంలో కంటిశుక్లం (క్యాటరాక్ట్), గ్లాకోమా, రెటీనా సంబంధిత వ్యాధులు, కార్నియా వ్యాధులు, చిన్నారుల నేత్ర వైద్యం, దృష్టి లోపాలు (రిఫ్రాక్టివ్ ఎర్రర్స్), మధుమేహ సంబంధిత నేత్ర వ్యాధులు వంటి విభిన్న కంటి సమస్యలకు నిర్ధారణ, చికిత్స, శస్త్రచికిత్స సేవలు అందుబాటులో ఉంటాయి. అత్యాధునిక నిర్ధారణ పరికరాలు, శస్త్రచికిత్స సదుపాయాలతో సకాలంలో చికిత్స అందిస్తూ మెరుగైన వైద్య ఫలితాలు అందించేందుకు ఈ కేంద్రం సిద్ధంగా ఉంది. ఈ సందర్భంగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "డాక్టర్ ఏఎస్ రావు నగర్‌లో అత్యాధునిక సదుపాయాలతో వాసన్ ఐ కేర్ ఆసుపత్రి ప్రారంభం కావడం ఎంతో ఆనందంగా ఉంది. నాణ్యమైన నేత్ర వైద్య సేవలు ప్రజలకు వారి ప్రాంతంలోనే అందుబాటులోకి రావడం అభినందనీయం. కంటి వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందేందుకు ఇటువంటి ప్రత్యేక ఆసుపత్రులు ఎంతో ఉపయోగపడతాయి. ప్రజలు కంటి ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకొని అవసరమైనప్పుడు నిపుణుల సలహాలు తీసుకోవాలి. ఈ ఆసుపత్రి ఉప్పల్ నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉత్తమ వైద్య సేవలను అందిస్తుందని విశ్వసిస్తున్నాను" అని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ ఫాకో రిఫ్రాక్టివ్ సర్జన్ డాక్టర్ సుధీర్ చిమకుర్తి, క్యాటరాక్ట్, విట్రియో-రెటీనా సర్జన్ డాక్టర్ సంకేత్ సింగ్ రాథోడ్, డాక్టర్ ప్రమోద్ కుమార్, న్యూరో-ఆప్తాల్మాలజీ, పీడియాట్రిక్, స్క్వింట్ సర్జన్ డాక్టర్ అమీషా బుధిరాజా మరియు ఆక్యులోప్లాస్టీ సర్జన్ డాక్టర్ మనోజ్ పులారి ఇలా అన్నారు" మంచి దృష్టి ప్రతి వ్యక్తి జీవన నాణ్యత, విద్య, ఉత్పాదకతకు అత్యంత కీలకం. అనేక నేత్ర వ్యాధులు ఎలాంటి లక్షణాలు లేకుండానే నెమ్మదిగా అభివృద్ధి చెంది, దృష్టి తీవ్రంగా దెబ్బతిన్న తర్వాతే గుర్తించబడుతున్నాయి. ఏఎస్ రావు నగర్‌లో మా కొత్త కేంద్రం ద్వారా ప్రజలకు అత్యాధునిక నేత్ర వైద్య సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, సకాలంలో కంటి పరీక్షలు, ప్రారంభ దశలోనే వ్యాధుల నిర్ధారణ, తగిన చికిత్సపై అవగాహన కల్పించడమే మా లక్ష్యం. ఆధునిక సాంకేతికత, అనుభవజ్ఞులైన వైద్య బృందంతో శాస్త్రీయ ఆధారిత, రోగి కేంద్రిత వైద్య సేవలను అందించేందుకు కట్టుబడి ఉన్నాము" అని తెలిపారు.

## కుల్కచర్ల మండల ఎంపీఓగా భాస్కర్ గౌడ్



**కుల్కచర్ల, జూలై 10( జనంసాక్షి) :** మండల ఎంపీఓగా కుల్కచర్ల పంచాయతీ కార్యదర్శిగా భాస్కర్ గౌడ్ కు జిల్లా పంచాయతీ అధికారి పూర్తి బాధ్యతలను అప్పగించి ఉత్తర్వులు శుక్రవారం జారీ చేశారు.ఆయన ఇకపై పంచాయతీ కార్యదర్శిగా ఎంపిఓగా నిధులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి మండల ఎంపీవోగా బాధ్యతలు అప్పగించడంతో మరింత బాధ్యత పెరిగిందన్నారు.మండల ప్రజలకు సర్పంచులకు గ్రామస్థాయి అధికారులకు అందుబాటులో ఉండి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. సర్పంచులు ప్రజాప్రతినిధులు, పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఆయన కోరారు.

# ప్రభుత్వం వెంటనే జెహెచ్ఎస్ పథకం అమలు చేయాలి



**నిజాంపేట్ జూలై 10 (జనంసాక్షి)**

రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జర్నలిస్టులకు సైతం ఆరోగ్య భద్రత కల్పించాలని, ఇందుకుగాను ఇప్పటికే ప్రారంభించి అమలు చేస్తున్న ఈ హెచ్ ఎస్ తో పాటు జె హెచ్ ఎస్ పథకాన్ని పునః ప్రారంభించాలని తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే) హెచ్--143 కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో సూరారంలోని విబిపి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం మల్లారెడ్డి ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం, యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆస్కాని మారుతి సాగర్ శిబిరాన్ని ప్రారంభించి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 7 లక్షల కుటుంబాలకు పైగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డు ప్రవేశపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం 20 వేలకు పైగా ఉండే జర్నలిస్టులను విస్మరించడం అన్యాయమన్నారు. వెంటనే జర్నలిస్ట్ హెల్త్ స్కీం పునరుద్ధరించాలని ఆయన కోరారు ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులు తమ ఆరోగ్యాన్ని కూడా అదే స్థాయిలో సంరక్షించుకోవాలని అన్నారు. వృత్తి ఒత్తిళ్లు, నిరంతర విధి నిర్వహణ మధ్య ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజానికి మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆయన సూచించారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించి జర్నలిస్టులకు యూనియన్ సభ్యత్వాలను తన చేతుల మీదుగా అందజేశారు. శిబిరంలో పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడంతో పాటు వైద్యుల నుంచి ఆరోగ్య పరిరక్షణపై సూచనలు, సలహాలు పొందారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి కూడా విశేష స్పందన లభించింద ని తెలిపారు. నీకు తెలీదు ఈ కార్యక్రమంలో బిజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యులు రంగు వెంకటేష్ గౌడ్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కోల వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి కోలేపాక వెంకట్, సీనియర్ జర్నలిస్టులు సురేందర్, కళ్యాణ్, శివ, టీయూడబ్ల్యూజే కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి మాధవరెడ్డి, కన్వీనర్ ఎర్రోళ్ల కృష్ణ, ఉపాధ్యక్షులు బాన్సాద వెంకటేష్, శ్రీనివాస్, సాయిలు, కార్యనిర్వాహక కార్యదర్శులు ఎర్రం పెంటయ్య, యాకూబ్, సందీప్, సూర్యచందర్, కార్యవర్గ సభ్యులు సతీష్, పల్నాటి శివకుమార్, రాజు, భిక్షపతి, బాబు, శివ, అనంతరావుతో పాటు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

### ఫోకస్, సర్వ్ కనెక్ట్ కార్యక్రమాలతో జిల్లా క్లబ్‌ను

# అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చే విధంగా కృషి చేస్తాం

### డిస్ట్రిక్ట్ 320సి గవర్నర్ కల్యం కృష్ణారెడ్డి



**కాప్రా, జూలై 10 (జనంసాక్షి) :** ఫోకస్ , సర్వ్ కనెక్ట్ అనే అరుదైన అద్భుతమైన కార్యక్రమాలతో దృష్టి జిల్లా క్లబ్ ను అన్ని రంగాలలో అంతర్జాతీయ స్థాయి గుర్తింపు వచ్చే విధంగా ముందుకు తీసుకెళ్తామని లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్టిక్ గవర్నర్ కల్లెం కృష్ణారెడ్డి పేర్కొన్నారు. 2026 27 సంవత్సరానికి గాను డిస్టిక్ 320సి గవర్నర్గా ఎన్నికైన కల్లెం కృష్ణారెడ్డి హాంగ్ కాంగ్ లో జరిగిన ప్రమాణ స్వీకార కార్యక్రమంలో సతీ సమేతంగా పాల్గొని ప్రమాణ స్వీకారం పూర్తిచేసుకుని వచ్చిన అనంతరం ఈసీఐఎల్ నుండి రాధిక చౌరస్తా వరకు డిస్టిక్ లైన్స్ క్లబ్ లు డిస్టిక్ క్యాబినెట్ భారీ ర్యాలీ నిర్వహించి, రాధిక సాగర్ గ్రాండ్ లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సభ్యులందరూ మీ సేవ కార్యక్రమాల్లో భాగస్వాములను చేసే క్రమంలో సభ్యత్వ వృద్ధి సేవా కార్యక్రమాల విస్తరణ ఎల్సిఐఎఫ్ బలోపేతం నాయకత్వ వికాసం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జ జిల్లా గవర్నర్‌కు ఘన స్వాగతం లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320 సి నూతన జిల్లా గవర్నర్ లయన్ కల్లెం కృష్ణా రెడ్డి , ప్రథమ మహిళ లయన్ లలితా రెడ్డి గారికి హాంకాంగ్‌లో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ 108వ అంతర్జాతీయ మహాసభలో జిల్లా గవర్నర్‌గా విజయవంతంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సందర్భంగా జిల్లా గవర్నర్ దంపతులను పుష్పగుచ్ఛాలు, శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. హాంకాంగ్ అంతర్జాతీయ మహాసభలో జిల్లా 320జకి లభించిన చార్టర్ చాలెంజ్ అవార్డు జిల్లాకు గర్వకారణమని పేర్కొన్నారు. జిల్లా క్యాబినెట్ సెక్రటరీ లయన్ కల్లెం మోహన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా గవర్నర్ గారికి జిల్లా సభ్యుల తరఫున హృదయపూర్వక స్వాగతం పలికి, జిల్లా అభివృద్ధికి ప్రతి క్లబ్ సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ గవర్నర్లు సురేష్ కుమార్ మండ, గుంటుక శేఖర్ రెడ్డి, పి డి జి లు పి. సూర్యనారాయణ బిఆర్ రావు, వి కృష్ణ ప్రసాద్, డిస్ట్రిక్ట్ క్యాబినెట్ ట్రెజరర్ శ్రీనివాసరావు మూలవర్తి, ప్రేరణ టీం కోఆర్డినేటర్ పావని మహిపాల్ రెడ్డి, ర్యాలీ స్ కోఆర్డినేటర్ నవీన్ యాదవ్, రీజియన్ చైర్‌పర్సన్లు, జోన్ చైర్‌పర్సన్లు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులు పెద్ద సంఖ్యలో లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులపై మంత్రి శ్రీధర్ బాబును కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



**నిజాంపేట్ జులై 10( జనం సాక్షి) :**

కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబుని వారి నివాసంలో కలిసి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామారం కొంపల్లి సర్కిళ్లలో రూ.13కోట్ల వ్యయంతో చేపట్టాల్సిన అంతర్గత సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, కమ్యూనిటీ హాల్లో నిర్మాణం, ఇతర మౌలిక సదుపాయాల కల్పన సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన సమగ్ర నివేదికను మంత్రికి శుక్రవారం అందజేశారు. ఈసందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు నివేదికను పరిశీలించి సానుకూలంగా స్పందించారు. అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను స్థానిక సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజనకు పంపిస్తూ, వీలైనంత త్వరగా ప్రతిపాదిత పనులను మంజూరు చేసి ప్రారంభించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఈకార్యక్రమంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్ తో తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలి : టీడబ్ల్యూజేఎఫ్



**నిజాంపేట్ జూలై 10 (జనంసాక్షి) :** జర్నలిస్టులకు ఆంక్షలు లేకుండా ఉచిత బస్ పాసులు ఇవ్వాలని టిడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పాసుల సౌకర్యం కల్పించాలని పిలుపులో భాగంగా టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ కమిటీ ఆధ్వర్యంలో జీడిమెట్ల ఆర్టీసీ డిపో మేనేజర్ ఆంజనేయులకు వినతి పత్రం అందజేశారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా సేవలందిస్తున్నామని. ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ చాలా ఏళ్ళుగా మాయొక్క జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీపై ప్రయాణ సదుపాయం అమలు చేస్తున్నందుకు కొంత తోడ్పాటు అందించడం జరుగుతుందని అన్నారు. గత కొంతకాలంగా 1/3 చార్జీలు అంటూనే దాదాపు 50% చార్జీలు వసూలు చేస్తున్నారు. టిడబ్ల్యూజేఎఫ్ కుత్బుల్లాపూర్ ప్రధాన కార్యదర్శి అంగూరు గోవిందరావు మాట్లాడుతూ జర్నలిస్టులకు మోయలేని భారమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించి వార్తలు సేకరిస్తున్న జర్నలిస్టులకు ఈచార్జీలు భరించలేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తినే నమ్ముకొని సమాజ అభివృద్ధి కోసం పనిచేస్తున్న జర్నలిస్టుల కోసం ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉచితంగా బస్సు పాసులు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులు వార్తల సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి రావడంతో వారిపై ప్రయాణ చార్జీల భారం పడుతుంది. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ మా కొద్దిమంది జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరంగా ఉందన్నారు.

జర్నలిస్టులకు అన్ని అర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ వర్కింగ్ ప్రెసిడెంట్ శివకుమార్, నాయకులు ఇ.మంజుల, వంగరి రమేష్, కోటేశ్వరరావు, రమేష్, శ్యామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.



### కమిషనర్ తిప్పర్తి యాదయ్యకు శుభాకాంక్షలు తెలిపిన కార్మికులు

**నాచారం (జనంసాక్షి) :** మల్కాజిగిరి హెల్త్ అండ్ శానిటేషన్ జాయింట్ కమిషనర్ తిప్పర్తి యాదయ్య పుట్టిన రోజు సందర్భంగా వారిని కలిసి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియచేసినట్టు ఎంటమాలాజీ జనరల్ సెక్రటరీ పరమేష్, యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిదురాల యాకస్వామి తెలిపారు. అనంతరం తిప్పర్తి యాదయ్య కు శాలువాతో సత్కరించి, పూలమాలతో సన్మానించి కార్మికుల పక్షాన నిరంతరం అండగా ఉండి,తమ కార్మిక లోకం బాగుకోసం కృషి చేయాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది సతీష్,రమేష్, అంజయ్య, సోమయ్య, జంగయ్య, రాము తదితరులు పాల్గొన్నారు.

## తాండూరులో విద్యాసంస్థల బంద్ విజయవంతం



**తాండూరు జులై 10(జనంసాక్షి) :** తాండూరులో పీ డీ ఎస్ యూ , ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, బీసీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల ప్రతినిధులు, బీసీ సంఘం నాయకులు తాండూరులోని పలు కళాశాలలను బహిష్కరించి, విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు నిర్మించాలని, ప్రైవేట్ కార్పొరేట్ విద్యా వ్యవస్థను నియంత్రించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరుతూ నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంఘం కార్యవర్గ సభ్యులు కందుకూరి రాజ్‌కుమార్, పీడీఎస్ యూ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు శ్రీధర్, నవీన్, బీసీ సంఘం నాయకులు, మహిళా ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



**బంట్వారం జులై 10 (జనంసాక్షి) :** బంట్వారంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు లబ్ధిదారులకు మండల కేంద్రంలోని రైతు వేదికలో సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బక్క పురుషోత్తం రెడ్డి. ఈ కార్యక్రమంలో అధికారులు అనధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో బలవన్మరణం



**అంబర్‌పేట్, జూలై 10 (జనం సాక్షి):** అంబర్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మహంకాళి దేవాలయం సమీపంలోని అంబర్‌పేట్‌కు చెందిన ఎం. సాయి కిరణ్ (29) జీహెచ్ఎంసీ సానిటేషన్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. మద్యానికి బానిసైన అతడు తన ఇంటి బెడ్‌రూమ్‌లో చీరతో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే సీపీఆర్ నిర్వహించి 108కు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న 108 సిబ్బంది పరీక్షించగా అప్పటికే అతడు మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి మరణంపై ఎలాంటి అనుమానాలు లేవని, మద్యం మత్తులోనే ఈ అఘాయిత్యానికి పాల్పడి ఉండవచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## విద్యార్థుల సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలను ఉధృతం చేస్తాం

### వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు చేవెళ్లలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**చేవెళ్ల, జులై 10 (జనంసాక్షి)** విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పాఠశాలలు, కళాశాలల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమస్యలను వెంటనే పరిష్కరించకుంటే వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. బంద్‌కు సహకరించిన విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ సహాయ కార్యదర్శి మణి గౌడ్, పీడీఎస్‌యూ చేవెళ్ల డివిజన్ అధ్యక్షుడు న్యాలట అశోక్, నాయకులు అనిల్, శివప్రసాద్, పవన్ గౌడ్, దశరథ్, బన్నీ, ఫయాజ్, ఫరీద్, వరుణ్, వినయ్, రమేష్, కార్తీక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## భూ బకాసురుల చేతిలో భూమి కోల్పోయిన కుటుంబం

### నెలరోజులుగా న్యాయం కోసం ఎదురుచూపు






**జిల్లేడు చౌదరిగూడ, జూలై 10 (జనంసాక్షి):** భూ బకాసురుల మోసానికి గురై తమ విలువైన భూమిని కోల్పోయిన ఓ కుటుంబం నెల రోజులుగా న్యాయం కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరుగుతున్నా ఇప్పటికీ ఫలితం కనిపించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తమ భూమిని అక్రమంగా ఇతరుల పేర్లకు బదిలీ చేసి లక్షల రూపాయలు దండుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకుని తమ భూమిని తిరిగి ఇప్పించాలని బాధితులు అధికారులను కోరుతున్నారు. రంగారెడ్డి జిల్లా జిల్లేడు చౌదరిగూడ మండలం తురక ఎనకేపల్లి గ్రామానికి చెందిన మట్టి రమేష్, ఆయన తల్లి దేవమ్మకు చెందిన 1 ఎకరం 18 గుంటల భూమిని కొందరు వ్యక్తులు అక్రమంగా కాజేశారని వారు ఆరోపించారు. ఈ వ్యవహారంలో తట్టేపల్లి రాములు, కొల్లూరు లక్ష్మయ్యతో పాటు వేములనర్వ గ్రామానికి చెందిన మరికొందరి పాత్ర ఉందని బాధితులు పేర్కొన్నారు. తమకు తెలియకుండా స్థానికుల సహకారంతో భూమికి సంబంధించిన పట్టా ఇతరుల పేర్లకు మార్చి, అనంతరం భారీ మొత్తాలకు విక్రయించారని ఆరోపించారు. కోట్ల రూపాయల విలువ చేసే తమ భూమిని కోల్పోవడంతో కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోందని, జీవనాధారం లేక చిన్నపిల్లలతో కష్టాలు పడుతున్నామని వాపోయారు. ఈ ఘటనపై ఫిర్యాదు చేసి నెలరోజులు గడిచినా ఇప్పటివరకు ప్రధాన నిందితులు పోలీసుల ఎదుట హాజరు కాలేదని, కేసు దర్యాప్తు వేగవంతం చేసి తమకు న్యాయం చేయాలని మట్టి రమేష్, దేవమ్మ విజ్ఞప్తి చేశారు. తమ భూమి తిరిగి వచ్చే వరకు న్యాయ పోరాటాన్ని కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.


### సోలార్ డిహైడ్రేషన్ ప్రాసీడింగ్ యూనిట్‌ని సందర్శించిన అధికారులు



**మోమిన్‌పేట, జూలై 10 (జనంసాక్షి) :** దేవరంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీలో, సోలార్ డీహైడ్రేషన్ ప్రాసెసింగ్ యూనిట్‌ని సందర్శించిన అడిషనల్ కలెక్టర్ , ప్రాసెసింగ్ గురించి అన్ని వివరాలు అడిగి తెలుసుకున్నారు, కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా హార్టికల్చర్ ఆఫీసర్ సత్తార్ , గ్రామ సర్పంచ్ అశోక్ దేవరంపల్లి ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ సీఈఓ రాకేష్‌లను గ్రామ సర్పంచ్ అశోక్ ఘనంగా సన్మానం చేశారు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లు వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘట్కేసర్‌లో శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్

### ప్రారంభించిన ఎంపీ ఈటల రాజేందర్ : నాణ్యమైన వైద్య సేవలు అందించాలని సూచన



**ఘట్కేసర్, జూలై 10 (జనంసాక్షి) :** ఘట్కేసర్ సర్కిల్ పరిధిలోని ఘట్కేసర్ డివిజన్‌లో జగదాంబ థియేటర్ ఎదురుగా నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీనివాస మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యుడు , మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డితో కలిసి రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సిబ్బంది, యాజమాన్యంతో మాట్లాడి అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడం వైద్య సంస్థల ప్రధాన బాధ్యత అని అన్నారు. ఆధునిక వైద్య సాంకేతికత, నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన ఆసుపత్రులు ప్రజలకు అందుబాటులో ఉండడం కాలానుగుణ అవసరమని పేర్కొన్నారు. ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందేలా ఆసుపత్రి యాజమాన్యం కృషి చేయాలని సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు ఒకే చోట వివిధ విభాగాల వైద్య సేవలు అందించేలా ఈ ఆసుపత్రి ఏర్పాటు కావడం సంతోషకరమని ఆయన అన్నారు. ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి మెరుగైన వైద్య సేవలు అత్యంత అవసరమని చెప్పారు. అత్యాధునిక సౌకర్యాలు, అనుభవజ్ఞులైన వైద్యులు, సిబ్బందితో ఈ ఆసుపత్రి ప్రజలకు నమ్మకమైన వైద్య సేవలు అందించి ప్రాంతీయ ప్రజల ఆదరణ పొందాలని ఆకాంక్షించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సేవలను మరింత విస్తరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అధ్యక్షుడు కొమ్మిడి విక్రాంత్ రెడ్డి, బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైద్యులు, ఆసుపత్రి యాజమాన్య ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన ఆసుపత్రి ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం అనంతరం అతిథులను ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

## రూ.50 లక్షలతో మార్కెట్ యార్డ్ భవన నిర్మాణానికి భూమిపూజ



**కుల్కచర్ల, జూలై 10 (జనంసాక్షి) :** మండల కేంద్రంలో రూ. 50 లక్షల వ్యయంతో నిర్మించనున్న మార్కెట్ యార్డ్ కార్యాలయ భవన నిర్మాణానికి స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిగి ఎమ్మెల్యే, టీపీసీసీ ట్రైనింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి భూమి పూజ నిర్వహించి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యమని, మార్కెట్ యార్డ్ కార్యాలయ భవనం నిర్మాణంతో రైతులు, వ్యాపారులకు మరింత మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బొలుసని భీమ్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీయస్ ఆంజనేయులు ముదిరాజ్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్, స్థానిక సర్పంచ్ అంజిలయ్య, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

### రూ.19 కోట్లతో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచనలు

### మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాలతో పనుల పురోగతిని పరిశీలించిన కాంగ్రెస్ నాయకులు



**ఉప్పల్ /హబ్సీగూడ, జూలై 10 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని రామంతాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం పరిశీలించారు. ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు హబ్సీగూడ డివిజన్ అధ్యక్షుడు కంది శ్రవణ్ కుమార్ రెడ్డి స్థానిక నాయకులు, కాలనీ వాసులతో కలిసి చెరువు వద్ద జరుగుతున్న అభివృద్ధి పనులను సందర్శించారు. కాంట్రాక్టర్‌తో మాట్లాడి పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు నిర్ణీత గడువులోపు పనులు పూర్తి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కంది శ్రవణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, ఉప్పల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. మందుముల పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు రామంతాపూర్ పెద్ద చెరువు అభివృద్ధి కోసం రూ. 19 కోట్ల నిధులు మంజూరు కావడం హర్షణీయమన్నారు. మొత్తం 18.23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న పెద్ద చెరువు పరిసరాలను ఆధునికీకరించేలా సుందరీకరణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ నిధులతో బతుకమ్మ కొలను, వాకింగ్ ట్రాక్, బహిరంగ వ్యాయామశాల, పచ్చదనం పెంపు, ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించే ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. హైడ్రా ఆధ్వర్యంలో చేపడుతున్న ఈ పనులతో ఎవరికీ నష్టం వాటిల్లదని, ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన స్పష్టం చేశారు. అభివృద్ధి పనులకు భారీగా నిధులు కేటాయించి, వేగంగా అమలు అయ్యేలా చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, ఈ పనుల కోసం నిరంతరం కృషి చేసిన ఉప్పల్ కాంగ్రెస్ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హబ్సీగూడ డివిజన్ నాయకులు రొండ్ల దామోదర్ రెడ్డి, ధర్మా నాయక్, మురళీకృష్ణ ముదిరాజ్, రాజు నాయక్, జావేద్, గుండు రాజన్న, మాలు నాయక్, వాసు నాయక్, వంగూరి నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణ, సాయికుమార్, సుమన్ నాయక్, శివ, అనిల్ మామిడాల, ఉమేష్, రంజిత్ పాల్గొన్నారు. రామంతాపూర్ డివిజన్ అధ్యక్షుడు సందీప్ పటేల్, శ్రీకాంత్ యాదవ్, జలీల్ పాషా, భాస్కర్, శాగ శ్రీధర్, గరిక సుధాకర్, అశోక్, సంధ్యారాణి, అంబికా గౌడ్, సచిన్, జంగయ్య, శ్యాముల్, మింటూ గౌడ్, చింటూ, శోభ, శ్రీలత, చైతన్యతో పాటు వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షుడు నామ్ రాజిరెడ్డి, బాలయ్య బాబు, ఉపేందర్ రెడ్డి, సంపత్ తదితరులు, పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

# భాజపాతోనే దేశ నిర్మాణాత్మక అభివృద్ధి సాధ్యం

**బిజెపి నేత డాక్టర్ అజిత్ సేనాపతి**



**శేరిలింగంపల్లి, జులై 09 (జనంసాక్షి) :**
దేశంలో, రాష్ట్రాలలో భారతీయ జనతా పార్టీ పాలనతోనే దేశ సౌభాగ్యం తోపాటు నిర్మాణాత్మక అభివృద్ధి సాధ్యపడుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అజిత్ సేనాపతి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బిజెపి రాష్ట ప్రధాన కార్యదర్శి డాక్టర్ గౌతమ్ రావుజీ ని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నిర్మాణాత్మక కార్యాచరణ, రాజకీయ అంశాలను వారు చర్చించినట్లు డాక్టర్ అజిత్ సేనాపతి తెలియజేశారు. ఇందులో భాగంగా శేర్లింగంపల్లిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ప్రస్తుతం భారతదేశంలో ప్రాపంచిక సమస్యల కన్నా అంతర్గత విభేదాలు, మత హింసలు పెరిగిపోయాయన్నారు. యావత్ ప్రపంచం భారతదేశాన్ని సమగ్రంగా అభివృద్ధి చెందిన అగ్రరాజ్యంగా, భారత ప్రధాని నరేంద్ర మోడీని విశ్వ గురువుగా కొనియాడుతుంటే ఇది మింగుడు పడని కొన్ని కుహనాశక్తులు దేశంలో అంతర్గత అశాంతిని రేకెత్తించి దేశ ప్రతిష్టను దిగజార్చేందుకు కుట్రలు పండుతుండడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రంలో గతంలో రెండు దఫాలు పరిపాలించిన బీఆర్ఎస్ పార్టీ, గత మూడేళ్లుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల రూపాయల అప్పుల్లోకి నెట్టేసి రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను దివాలా తీయడంతో పాటు నీచ రాజకీయాలకు ఒడిగాడుతూ భారతీయ జనతా పార్టీపై బురదజల్లేందుకు ప్రయత్నిస్తుండడం దిగజారుడు రాజకీయాలకు నిదర్శనంగా అభివర్ణించవచ్చన్నారు. ప్రస్తుతం దేశం తల క్లిష్ట పరిస్థితుల్లో ఉందని, దేశ సార్వభౌమత్వం కోసం, భవిష్యత్ తరాల మనుగడ కోసం దేశంలో మరో అవకాశం లేకుండా భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టాల్సిన ఆవశ్యకత ఉందని నొక్కి చెప్పారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బిజెపిని ఆదరించడం ద్వారా నిజమైన అభివృద్ధికి పునాదులు వేయాలని, ఆత్మగౌరవంతో కూడిన రాష్ట్ర అభివృద్ధికి శ్రీకారం చుట్టాలని డాక్టర్ అజిత్ సేనాపతి పిలుపునిచ్చారు.

# రాజస్థాన్ ఘటనపై ఉప్పల్‌లో కొవ్వొత్తుల ర్యాలీ

**బాధిత చిన్నారికి న్యాయం చేయాలని ఇర్షాద్ ఖాన్ డిమాండ్**



**ఉప్పల్, జూలై 10 (జనం సాక్షి) :** రాజస్థాన్ రాష్ట్రంలోని శ్రీగంగానగర్‌లో 13 ఏళ్ల మైనర్ బాలికపై జరిగిన దారుణ సామూహిక అత్యాచారం, అక్రమ రవాణా ఘటనను తీవ్రంగా ఖండిస్తూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇర్షాద్ ఖాన్ (ఉప్పల్ ఖాన్) ఆధ్వర్యంలో ఉప్పల్‌లో శుక్రవారం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఉప్పల్ సర్వే నుంచి ఉప్పల్ రింగ్ రోడ్‌లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, యువజన ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద బాధిత చిన్నారి చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులు వెలిగించి ఘనంగా నివాళులర్పించారు. చిన్నారి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని మౌనం పాటిస్తూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఇర్షాద్ ఖాన్ మాట్లాడుతూ, మహిళలు, బాలికలపై జరుగుతున్న దారుణాలు సమాజాన్ని కలవరపెడుతున్నా యని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అమానుష ఘటనలకు పాల్పడిన ప్రతి నిందితుడిని చట్టప్రకారం అత్యంత కఠినంగా శిక్షించి, బాధిత కుటుంబానికి త్వరితగతిన న్యాయం చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. చిన్నారుల భద్రత కోసం తల్లిదండ్రులు, పాఠశాలల యాజమాన్యాలు, పోలీసు శాఖ, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు, సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఆయన పిలుపునిచ్చారు. మహిళలు, బాలికల రక్షణ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికీ తావులేకుండా ప్రభుత్వం సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సందీప్ భూషణ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ ఆదాల అంజయ్య, విజయ్, ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్ల యువజన నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని బాధిత చిన్నారికి సంఘీభావం తెలిపారు. దేశంలో మహిళల గౌరవం, భద్రతను కాపాడడం ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొన్న ఇర్షాద్ ఖాన్, ఇటువంటి దారుణ ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## పోచారం 8వ డివిజన్‌లో కాంగ్రెస్‌కు కొత్త ఊపు: కర్రే రాజేష్

**- గ్రామాల వారీగా పార్టీ విస్తరణే లక్ష్యం..**

**సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపు**



**పోచారం, జూలై 10 (జనం సాక్షి):**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పోచారం 8వ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో చౌదరిగూడలో కాంగ్రెస్ కార్యకర్తల ముఖ్య సమావేశం శుక్రవారం ఉత్సాహంగా నిర్వహించారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు కర్రే రాజేష్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా కర్రే రాజేష్ మాట్లాడుతూ, పార్టీకి కార్యకర్తలే బలమని, వారి సంక్షేమం, సమస్యల పరిష్కారమే తన తొలి ప్రాధాన్యమని అన్నారు. రాబోయే నెల రోజుల్లో మరో విస్తృత స్థాయి సమావేశాన్ని నిర్వహించి పార్టీ బలోపేతానికి గ్రామాల వారీగా కార్యాచరణ రూపొందిస్తామని వెల్లడించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు తదితర సంక్షేమ పథకాలపై ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు సూచించారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మార్గదర్శకత్వంలో పోచారం డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం శ్రమిస్తానని రాజేష్ స్పష్టం చేశారు.ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యల పరిష్కారంలో ముందుండాలని, ప్రతి కార్యకర్త పార్టీ సైనికుడిలా పనిచేసి రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ విజయానికి బాటలు వేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాగసముందర్‌లో జల మహోత్సవ కార్యక్రమం.

**ధారూర్ జులై 10(జనంసాక్షి) :** జల్ జీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ధారూర్ మండల పరిధిలోని నాగసముందర్ గ్రామంలో జల మహోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామ ప్రజలకు నీటి అవసరం, నీటి సంరక్షణ ప్రాముఖ్యత, గ్రిడ్ ద్వారా వచ్చే త్రాగునీటి మూలం మరియు ప్రభుత్వం అందిస్తున్న శుద్ధి చేసిన త్రాగునీటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. ల్యాబ్ సిబ్బంది గ్రామస్తులకు త్రాగునీటి నాణ్యత గురించి వివరించి, నీటి నమూనాలపై పరీక్షలు ప్రదర్శించారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించి నీటిని సంరక్షించుకోవడం, ప్రభుత్వం అందిస్తున్న శుద్ధి చేసిన త్రాగునీటిని జాగ్రత్తగా వినియోగించుకోవడం గురించి నినాదాలు చేశారు. గ్రామాన్ని 'హర్ ఘర్ జల్' గ్రామంగా ప్రకటించారు. గ్రామంలోని అన్ని ఇళ్లకు (100%) ట్యాప్ కనెక్షన్లు కల్పించారు.తర్వాత 'జల్ అర్పణ' కార్యక్రమం నిర్వహించి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ ద్వారా గ్రామంలో నిర్మించిన ప్రభుత్వ ఆస్తులను గ్రామ పంచాయతీకి అధికారికంగా అప్పగించారు. ఈ పథకం కింద గ్రామంలో 8.2 కి.మీ పైప్‌లైన్ వేశారు. 935 గృహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇచ్చారు. గ్రిడ్ ద్వారా త్రాగునీటి సరఫరా క్రమం తప్పకుండా జరుగుతోందని తెలిపారు.
కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన ఉద్యోగులు, గ్రామ పంచాయతీ సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ రత్న ప్రసాద్, ఏఈ ఎం. రాఘవేంద్ర, గ్రామ సర్పంచ్ కోలి వెంకటేశ్వర్, ఉపసర్పంచ్ మదారి సంగీత యాదప్ప, గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్**

**కుల్కచర్ల, జూలై 10 (జనం సాక్షి ):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా క్షేత్ర స్థాయి సిబ్బందితో శుక్రవారం మండల వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నులిపురుగులు ముఖ్యంగా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత లోపించడం మూలంగా అవి శరీరం లోపల ప్రవేశిస్తాయి వీటి మూలంగా పిల్లలలో పోషకాహార లోపం,రక్తహీనత,శారీరకంగానూ,మానసికంగానూ మందకొడిగా ఉంటారు. కావున వీటిని నిర్మూలించడానికి ఆల్బెండజోల్ మాత్రలను ఇవ్వడం జరుగుతుంది.జూలై 13 రోజు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలు ,ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలు ,సంక్షేమ వసతి గృహాల్లోని విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రల పంపిణీ ఉంటుందని అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, ఎవరైనా ఆరోజు మిస్ అవడం జరిగితే జూలై 20 రోజు మళ్లీ పంపిణీ ఉంటుందని తెలిపారు. కావున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


## బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే తప్పు.

నాచారం, జూలై 9: బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన ఇద్దరు యువకులపై నాచారం పోలీసులు కేసు నమోదు చేశారు. న్యాయస్థానం వారిద్దరికీ రెండు రోజుల స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ విధించింది. నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని డిపిఎస్ పాఠశాల గల్లీలో నిర్మానుష్య ప్రదేశంలో మద్యం సేవిస్తున్న తాటికాయల సతీష్ (30), ఎం.డి. సల్మాన్ (25) అనే ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. సతీష్ రాఘవేంద్ర నగర్‌కు చెందిన ప్రైవేట్ ఉద్యోగి, సల్మాన్ ఎరుకల బస్తీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగి. వారిపై కేసు నమోదు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచారు. విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి వారిద్దరికీ రెండు రోజుల స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ విధించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మహిళలను వేధించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించడం వంటి చర్యలను న్యాయస్థానం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని, ఇటువంటి నేరాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. నాచారం ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మహిళలను వేధించడం లేదా ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు పాల్పడవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అలాంటి వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

# రోడ్ల మరమ్మతులు, ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపుకు జెడ్సీ సీరియస్

*రామంతపూర్, శేరిలింగంపల్లి ప్రాంతాల్లో క్షేత్రస్థాయి పర్యటన*




- **గుంతలు పూడ్చి సురక్షిత ప్రయాణం కల్పించాలి**
- **ప్రజా స్థలాలు ఆక్రమణలకు దూరంగా ఉంచాలి**
- **ప్రజల సౌకర్యమే ప్రధాన లక్ష్యం**

**శేరిలింగంపల్లి, జూలై 10:** శేరిలింగంపల్లి జోన్ పరిధిలో రద్దీ ప్రాంతాల్లో రోడ్లు త్వరగా దెబ్బతిని గుంతల మయమవుతున్నాయని, సురక్షితమైన ప్రయాణం కోసం రోడ్ల మరమ్మతులకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలని శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ అధికారులకు ఆదేశించారు. సైబరాబాద్ పరిధిలో కొనసాగుతున్న పాట్ హోల్స్, రోడ్ల మరమ్మతు పనులను శుక్రవారం జెడ్సీ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి సమీక్షించారు. జోన్ ఎస్ఈ, శేరిలింగంపల్లి ఉప కమిషనర్, ఇతర అధికారులతో కలిసి పర్యటించిన ఆయన, వర్షాకాలంలో రోడ్లు త్వరగా దెబ్బతినే అవకాశం ఉందని, గుంతలను ప్రాధాన్యత క్రమంలో పూడ్చివేయాలని సూచించారు. మన్నికైన మరమ్మతులు చేపట్టాలని, మినీ ట్యాండం వైబ్రేటరీ రోలర్స్ ఉపయోగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జెడ్సీ స్వయంగా రోడ్ రోలర్ నడిపి పనుల నాణ్యతను పరిశీలించడం ఆకర్షణీయంగా మారింది.
అదే సందర్భంగా డిఎల్ఎఫ్ ప్రాంతంలో ఫుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం నిర్వహించారు. ప్రజా స్థలాలు, ఫుట్‌పాతులు, రహదారులు ప్రజలకు సంబంధించినవని, వాటిని ఆక్రమణలకు దూరంగా ఉంచాలని జెడ్సీ స్పష్టం చేశారు. ఆక్రమణల తొలగింపు తర్వాత పాదచారులు, ప్రజల రాకపోకలు సజావుగా సాగుతాయని, ప్రజా రవాణా సౌకర్యం మెరుగుపడుతుందన్నారు. ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన రోడ్లు, అడ్డంకులు లేని ఫుట్‌పాతులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా కొనసాగుతామని నారాయణ్ అమిత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జోన్ అధికారులు, సర్కిల్ అధికారులు, పట్టణ ప్రణాళిక విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# హాకా రైతు సేవా కేంద్రంతో రైతులకు మేలు

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి జులై 10(జనంసాక్షి) :** రైతాంగానికి అవసరమైన అన్ని రకాల సేవలు, సదుపాయాలు ఒకే చోట అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న రైతు సేవ కేంద్రాలతో రైతులకు ఎంతో మేలు జరుగుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.మండలంలోని మెదక్ పల్లి గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన హాకా రైతు సేవ కేంద్రాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.రైతులు సాగుకు కావలసిన నాణ్యమైన విత్తనాలు,ఎరువులు అందజేయాలని సెంటర్ నిర్వాహకులకు పేర్కొన్నారు.చుట్టుపక్కల గ్రామాల రైతులందరూ అందుబాటులో ఉండే హాకా రైతు సేవ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం గ్రామంలోని ప్రత్యేక ఇనుమరేషన్ బిఎల్ఓ కేంద్రానికి వెళ్లి పరిశీలించారు.ఓటర్ జాబితా డిజిటలైజేషన్ నమోదు,సవరణ ప్రక్రియను స్వయంగా పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.తహసిల్దార్ రమేష్ తో చరవాణిలో మాట్లాడి ప్రతి బూతుకు అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచనలు చేశారు.ప్రతి ఒక్కరూ ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటు హక్కును పరిరక్షించుకోవాలని కోరారు.ఓటు అనేది ప్రతి పౌరుడి రాజ్యాంగబద్ధమైన హక్కు అని నిర్లక్ష్యం చేయకుండా పేరు



నమోదు,మార్పులు చేర్పులు నమోదును పూర్తి చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాసు శ్రీనివాస్ రెడ్డి,డిసిసి ప్రధాన కార్యదర్శి రఘు రములు,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యటా నరసింహ, ఆమనగల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్ గట్ల కేశవరెడ్డి, ఏవో రేణుక చక్రవర్తిని,బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి,స్థానిక సర్పంచ్ రమేష్,ఉప సర్పంచ్ సుధాకర్ రెడ్డి, హాకా సెంటర్ నిర్వాహకులు విష్ణుగౌడ్, ఆయా గ్రామాల సర్పంచులు రాము యాదవ్, రాజు, భారతమ్మ గోపాల్,ఏఎంసీ డైరెక్టర్లు శ్యాంసుందర్ రెడ్డి,అజీమ్,వెంకట్ రెడ్డి, నాయకులు భగవాన్ రెడ్డి, శ్రీనివాసమూర్తి, కసిరెడ్డి విజేందర్ రెడ్డి, నరేందర్ గౌడ్,గోపాల్ రెడ్డి,ఆవంచ నరసింహారెడ్డి, రమేష్ యాదవ్,కాకి కృష్ణ, డేవిడ్, అజీజ్, ఆరిఫ్, రేణురెడ్డి, పబ్బతి వెంకటయ్య, రాజేందర్ నాయక్, నాయకులు, మహిళలు పాల్గొన్నారు.

# ప్రజా భద్రతకు అమీర్‌పేట పోలీసుల కృషి

## ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీలు



**అమీర్‌పేట, జూలై 10 (జనంసాక్షి) :** నగరంలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణలో భాగంగా చేపట్టిన విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా అమీర్‌పేట పరిసర ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. అమీర్‌పేట ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్ఐలు, పోలీసు సిబ్బంది తనిఖీల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నంబర్ ప్లేట్ లేని వాహనాలు, ట్రిపుల్ రైడింగ్ చేస్తున్న ద్విచక్ర వాహనదారులను గుర్తించి చట్టపరమైన చర్యలు చేపట్టారు. నిబంధనలు ఉల్లంఘించిన పలు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, వాహనాలకు నంబర్ ప్లేట్ ఏర్పాటు చేసుకోవడంతో పాటు ట్రిపుల్ రైడింగ్‌కు పాల్పడవద్దని పోలీసులు హెచ్చరించారు. ప్రజల భద్రత, నేరాల నివారణ కోసం ఇలాంటి విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు.

# బహిరంగంగా మద్యం సేవించిన ఇద్దరిపై కేసు

## రెండు రోజుల స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ విధించిన న్యాయస్థానం



**నాచారం, జూలై 10 (జనంసాక్షి) :** బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్న ఇద్దరు వ్యక్తులపై నాచారం పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం, నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని డీపీఎస్ పాఠశాల సమీపంలోని గల్లీలో నిర్మానుష్య ప్రాంతంలో మద్యం సేవిస్తున్న తాటికాయల సతీష్ (30), రాఘవేంద్ర నగర్ నివాసి, అలాగే ఎం.డి. సల్మాన్ (25), ఎరుకల బస్తీ, నాచారం నివాసిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. నిందితులను శనివారం న్యాయస్థానంలో హాజరుపరచగా, విచారణ అనంతరం గౌరవ న్యాయమూర్తి ఇద్దరికీ రెండు రోజుల పాటు స్వచ్ఛ భారత్ కమ్యూనిటీ సర్వీస్ నిర్వహించాలని ఆదేశించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మహిళలను వేధించడం, ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలను న్యాయస్థానం తీవ్రంగా పరిగణిస్తోందని, ఇలాంటి నేరాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు కొనసాగుతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాచారం ఇన్‌స్పెక్టర్ ధనుంజయ్ మాట్లాడుతూ, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, మహిళలను వేధించడం, ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడవద్దని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# ప్రజలకు పారదర్శకమైన పోలీస్ సేవలను అందించాలి

## ఫ్యూచర్ సిటీ కమిషనర్ డా.తరుణ్ జోషి

**తలకొండపల్లి జులై 10(జనంసాక్షి):** ప్రజలకు పారదర్శకమైన,నాణ్యమైన పోలీసు సేవలను అందించాలని ఫ్యూచర్ సిటీ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి అన్నారు.శుక్రవారం ఫ్యూచర్ సిటీ పరిధిలోని తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి పెండింగ్ లో ఉన్న కేసుల పురోగతిపై చర్చించారు.ప్రజలతో స్నేహపూర్వకంగా మేలుగుతూ శాంతిభద్రతలను కాపాడాలని సూచించారు. దొంగతనం కేసులను సమర్థవంతంగా అరికట్టి,అన్ని కేసుల వివరాలను ఎప్పటికప్పుడు నవీకరించాలన్నారు.సైబర్





నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజల్లో అవగాహన కల్పించాలి,ఈ సాక్షి యాప్,ను సమర్థవంతంగా వినియోగించి దర్యాప్తును నాణ్యతతో నిర్వహించి,ప్రజలకు సత్వర,పారదర్శక మరియు నాణ్యమైన పోలీసు సేవలు అందించాలని పేర్కొన్నారు. పోలీస్ స్టేషన్ పరిశుభ్రత, రికార్డుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచనలు చేశారు.ఈ తనిఖీలో మహేశ్వరం జోన్ డీసీపీ కె.నారాయణ రెడ్డి,ఏసీపీ ఎస్.జానకి రెడ్డి, తలకొండపల్లి ఎస్‌హెచ్ఓ వి. జానకి రామ్ రెడ్డి, ఎస్సై శేఖర్,గారితో పాటు పోలీస్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.